భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# Vivo యూజర్లకు గుడ్‌న్యూస్




భారత్ సమాచార్, డిజిటల్: స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు ప్రముఖ టెక్ సంస్థ Vivo గుడ్‌న్యూస్ చెప్పింది. తమ స్మార్ట్‌ఫోన్లకు Android 17 ఆధారిత OriginOS 7 అప్‌డేట్‌ను ఎప్పుడు అందించనున్నారనే విషయాన్ని కంపెనీ అధికారికంగా ప్రకటించింది. భారత్‌లో నిర్వహించిన కొత్త స్మార్ట్‌ఫోన్‌ల లాంచ్ ఈవెంట్ సందర్భంగా ఈ అప్‌డేట్ టైమ్‌లైన్‌ను వెల్లడించింది. దశలవారీగా వివిధ సిరీస్ ఫోన్లకు OriginOS 7ను అందించనున్నట్లు తెలిపింది.

ఇటీవల భారత్‌లో Vivo X Fold 6, V80, S2 FE స్మార్ట్‌ఫోన్‌లను కంపెనీ లాంచ్ చేసింది. అదే ఈవెంట్‌లో OriginOS 7 అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను ప్రకటించింది. ముందుగా Vivo X సిరీస్ ఫ్లాగ్‌షిప్ ఫోన్లకు ఈ లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అందనుంది. అక్టోబర్ 2026 చివరి నాటికి ఎంపిక చేసిన X సిరీస్ మోడళ్లలో అప్‌డేట్ రోల్‌అవుట్ ప్రారంభమవుతుంది.

## ఏ ఫోన్లకు ఎప్పుడు?

కంపెనీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 2026 చివరి నాటికి Vivo X Fold 5, X300 Ultra, X300 Pro, X300, X300 FE మోడళ్లకు OriginOS 7 అప్‌డేట్ అందుతుంది. నవంబర్ మధ్య నుంచి X200 సిరీస్ ఫోన్లకు ఈ అప్‌డేట్ విడుదల కానుంది.

డిసెంబర్ మధ్యలో X Fold 3 Pro, X100 సిరీస్, V70, V60 సిరీస్ ఫోన్లకు OriginOS 7 అందుబాటులోకి వస్తుంది. డిసెంబర్ చివరి నాటికి V50 సిరీస్ ఫోన్లకు అప్‌డేట్ వస్తుంది. జనవరి 2027 చివరి నాటికి V40, S52, T5, T4 సిరీస్ ఫోన్లకు అప్‌డేట్ అందించాలని Vivo నిర్ణయించింది. ఇక ఫిబ్రవరి 2027 చివరి నాటికి V30తో పాటు Y సిరీస్‌కు చెందిన పలు ఫోన్లకు కూడా OriginOS 7 అందనుంది.

## OriginOS 7లో కొత్త ఫీచర్లు

OriginOS 7లో యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మరింత మెరుగుపరిచేలా పలు కొత్త ఫీచర్లను Vivo తీసుకొచ్చింది. యానిమేషన్ల కోసం Fluid Motion, కొత్త డిజైన్, Dynamic Translucent Materialతో పాటు Jovi AI ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

లాక్ స్క్రీన్‌ను యూజర్లకు నచ్చిన విధంగా మార్చుకునేందుకు Wiggle, Glint థీమ్స్‌ను అందించారు. అలాగే లాక్ స్క్రీన్‌పై వివిధ రకాలుగా స్పందించే AI Pet Pals కూడా

ఆకట్టుకోనున్నాయి. ఒకేసారి ఐదు అప్లికేషన్లతో పని చేసుకునేలా Origin Workbenchను రూపొందించారు. వీటితో పాటు AI Cross-App Drag వంటి ఫీచర్లు కూడా OriginOS 7లో అందుబాటులో ఉంటాయి.

కొత్త డిజైన్, AI ఫీచర్లు, మల్టీటాస్కింగ్ సామర్థ్యాలతో OriginOS 7ను మరింత స్మార్ట్‌గా, సులభంగా ఉపయోగించుకునేలా Vivo రూపొందించింది. అయితే మోడల్‌ను బట్టి అప్‌డేట్ అందుబాటులోకి వచ్చే సమయం మారే అవకాశం ఉంటుందని కంపెనీ షెడ్యూల్‌ను బట్టి తెలుస్తోంది.

© 2026 Bharath Samachar